తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
మంగళవారం, డిసెంబర్ 16, 2025 | సంపుటి-2 సంచిక-2 పేజీలు- 13
The Largest Readers Local Digital Daily

ఎమ్మెస్ అగర్వాల్ స్టీల్

## పరిశ్రమలో భారీ పేలుడు

4

- ఒకరు మృతి, ఇద్దరికీ గాయాలు
- పరిశ్రమ ముందు ఇరు గ్రామాల ప్రజల ధర్నా
- పరిశ్రమ యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్
- అవసరమైతే పరిశ్రమనే మూసివేయాలంటున్న ప్రజలు








# అయోమయంలో స్వతంత్రులు!

- రెబల్‌గా నిలబడ్డ వారికి పార్టీలో అవకాశం ?
- స్వతంత్రుల చూపు ఎటువైపో ?
- ఎవరి ఖాతాలో వారే వేసుకుంటున్న వైనం
- గ్రామాల అభివృద్ధి ముఖ్యమా.. పార్టీలు ముఖ్యమా ?
- ఎటూ తేల్చుకోలేక పోతున్న రెబల్, స్వతంత్రులు

3

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పార్టీకి వ్యతిరేకంగా నిలబడ్డ రెబల్స్ అభ్యర్థులతో పాటు స్వతంత్రంగా పోటీ చేసి గెలుపొందిన అభ్యర్థుల పరిస్థితి గందరగోళంగా మారింది. రెబల్‌గా పోటీ చేసి గెలిచిన వారికి తిరిగి పార్టీలో చేర్చుకునే అవకాశం ఉంటుంది. స్వతంత్రంగా గెలుపొందిన వారే అయోమయానికి గురవుతున్నారు. పార్టీలు ముఖ్యమా... గ్రామాభివృద్ధి ముఖ్యమా అనే మీమాంసలో పడుతున్నారు. అయితే స్వతంత్రుల చుట్టూ ప్రధాన పార్టీలు మాత్రం చక్కర్లు కొడుతున్నాయి. తమ పార్టీ మద్దతుదా రుడంటే... తమ పార్టీ అభ్యర్థి అని ఎవరికి వారే బహిరంగంగా చెప్పుకుంటూ సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. మరో వైపు ఏ పార్టీ వైపు మొగ్గు చూపాలో అర్థంగాక తికమక పడుతున్నట్లు తెలుస్తోంది. అయితే సర్పంచ్, వార్డు సభ్యులుగా ఎంపికైన వారికి బలే డిమాండ్ పలుకుతోంది. రెబల్, స్వతంత్ర అభ్యర్థులుగా గెలిచిన వారికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెడ్ కార్పెట్ పరిచి ఆహ్వానిస్తున్నారు. లక్షల రూపాయలు వెచ్చించి గెలిచిన అభ్యర్థులకు ఏ పార్టీ వైపు వెళ్లాలో తెలియని అయోమయంలో ఉన్నారు.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)



2

## మోడల్ సెన్సెస్ పూర్తి

- తెలంగాణ లో మూడు చోట్ల పూర్తి
- వచ్చే ఏప్రిల్ నుంచి దేశ వ్యాప్తంగా సర్వే
- పూర్తి సాంకేతికత వినియోగం

భారతదేశంలో 2027 జనాభా లెక్కల సేకరణకు సంబంధించి ప్రయోగాత్మక (ట్రయల్ రన్) ప్రక్రియ ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఇప్పటికే పూర్తి చేశారు. ఈ నెల 5 వ తేదీ నాడు సర్వే పూర్తి చేసి వాటి నివేదిక లు కూడా సంభందిత అధికారుల కి అందజేశారు. సంగారెడ్డి జిల్లాలో రామ చంద్ర పురం మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పినపాక మండలం, నల్గొండ జిల్లాలో తిప్పర్తి మండలాల్లో మోడల్ సెన్సెస్ పూర్తి అయింది. ఈ ట్రయల్స్ విధానం లో డిజిటల్ వ్యవస్థలు, మొబైల్ యాప్ పనితీరు, శిక్షణ అవసరాలు, ప్రజల స్పందనను పరీక్షించడానికి ఉపయోగపడతాయి.

సిరి న్యూస్, పటాన్ చెరు

## పల్లెల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

4

- అధికారం ఉంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి
- రానున్న ఎంపీటీసి, జడ్పిటిసి ఎన్నికల్లో సత్తా చాటాలి
- అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలు చెప్పాలి
- గ్రామాలభివృద్ధి భాద్యత నాదే
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు
- సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను సన్మానించిన ఎమ్మెల్యే

